


మన

# భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




సోమవారం 5 అక్టోబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

# 60 వేల మంది విద్యార్థులకు అల్పాహారం

**-మునగాలలో రూ. 9.60 కోట్లతో కమ్యూనిటీ కిచెన్**

**-అక్టోబర్ 6న శంకుస్థాపన చేయనున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

భానుపురి/సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట జిల్లాలోని 1,029 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న సుమారు 60 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించేందుకు మునగాల మండలంలో రూ. 9.60 కోట్లతో అత్యాధునిక కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు అక్టోబర్ 6న మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.మునగాల మండలంలో జాతీయ రహదారి పక్కన, మునగాల--మాధారం మధ్య ఎంపిక చేసిన స్థలంలో ఈ కేంద్రీకృత వంటశాలను నిర్మించనున్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులకు ఒకే కేంద్రం నుంచి ఆహారం తయారు చేసి, ప్యాకింగ్, రవాణా, పంపిణీ చేసే విధంగా ప్రాజెక్టును రూపొందిస్తున్నారు. దేశంలోనే అత్యాధునిక సదుపాయాలతో ఈ వంటశాలను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

**-సింగరేణి విరాళంతో ప్రాజెక్టు**

కమ్యూనిటీ కిచెన్ నిర్మాణానికి సింగరేణి కంపెనీ రూ. 9.60 కోట్ల విరాళం అందించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి చేసిన విజ్ఞప్తుల మేరకు సింగరేణి ఈ నిధులను సమకూర్చినట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులకు నేరుగా ప్రయోజనం చేకూర్చే ఈ కార్యక్రమానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి కంపెనీకి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి కృతజ్ఞతలు తెలిపారు.

**-1,029 విద్యాసంస్థలకు ఆహార సరఫరా**

హరేకృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. జిల్లాలోని సుమారు 1,029 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం అల్పాహారం తయారు చేసి సరఫరా చేయడం కమ్యూనిటీ కిచెన్ ప్రధాన ఉద్దేశం. అవసరాన్ని బట్టి ఎంపిక చేసిన కొన్ని జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజనం అందించే అంశాన్ని కూడా ప్రణాళికలో చేర్చారు.

**-నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యం**

వంటశాలలో ఆహార తయారీ, ప్యాకింగ్, రవాణా, పంపిణీ కోసం సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఆహార నాణ్యత, పోషక విలువలు, పరిశుభ్రత, సురక్షిత నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. విద్యార్థులకు పాఠశాల వేళల్లో పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, సంక్షేమానికి తోడ్పడేలా ఈ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు.

**-పనులపై మంత్రి పర్యవేక్షణ**



కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం, నిర్వహణ, ఆహార తయారీ, విద్యాసంస్థలకు సరఫరా వంటి అంశాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించనున్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, సంబంధిత అధికారులు, అమలు భాగస్వాములతో సమన్వయం చేస్తూ ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. నిర్మాణం పూర్తయిన తర్వాత ఈ వంటశాల ద్వారా సూర్యాపేట జిల్లాలోని వేలాది మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందనుంది.

# “సూర్యాపేట నియోజకవర్గ రచయితల సంఘం ఆవిర్భావం”

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేటలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెం.2 లో ప్రముఖ కవి రచయిత మనం వికాస్ వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్అధ్యక్షతన జరిగిన రచయితల కవుల సమావేశంలో సూర్యాపేట నియో జకవర్గ రచయితల సంఘం ఏర్పాటు చేస్తున్నట్లు గణేష్ పేర్కొన్నారు. జిల్లాలో అనేక సాహిత్య సాంస్కృతిక కళా రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్న సాహితీ వేత్తలను రచయితలను కవులను కళాకారులను ఏకతాటిపై నడిపించడానికి రచయితల సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న రచయి తలు కవులు సమాజాన్ని మేల్కొలిపే విధంగా రచనలు చేసేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రచనలువెలుగులోకి తెచ్చిసమాజం చైతన్యానికి రచయితల సంఘం ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. సూర్యా పేట నియోజక వర్గ రచయితల సంఘం అధ్యక్షులుగా శీలా అవిలేను, ప్రధాన కార్యదర్శిగా గొడితాల వెంకటే శ్వర్లు (జీ.వి) , ఉపాధ్యక్షులుగా పబ్బతి వెంకటేశ్వర్లు ,పోతుగంటివీరాచారి, కార్యదర్శులు గా మెంతబో యిన సైదులు, ఏబెల్ శశి,మహిళా కార్యదర్శి గా ఎన్.సి.రోజా, కార్యవర్గ సభ్యులుగా గడ్డం క్రిష్ణారెడ్డి, ఆలకుంట్ల లింగయ్య,కందుకూరి యాదగిరి, లింగాల




శ్రీనివాస్ , విజయ్ కుమార్ , వనం మంజు భార్గవి , షేక్ అలీమొద్దీన్, కుసుమ సిద్ధారెడ్డి ఎంపిక అయినట్లు తెలియజేశారు. ఈ సంఘానికి సీనియర్ రచయిత బెల్లంకొండ శ్రీరాములు ని అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు తెలియజేశారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసిన సర్వోత్తమ్ రెడ్డి



భానుపురి/భువనగిరి

భువనగిరి పార్లమెంట్ సభ్యులు, పిసిసి పబ్లిసిటీ, మీడియా కమిటీ చైర్మన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన నల్లగొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచార నిర్వహణ, గ్రాడ్యుయేట్ ఓటర్లను సమన్వయం చేసుకోవడం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది, సూర్యాపేట మండల మాజీ వైస్ ఎంపిపి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్యామ్ సుందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి రవీందర్ రెడ్డి (కబడ్డీ), మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

# గురుస్వాముల సమ్మేళనం లో ముత్యంరాజు కు ఘనంగా సన్మానం

భానుపురి /సూర్యాపేట టౌన్

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్.రంగు ముత్యంరాజు గురుస్వామి ని విజయవాడ నగరం లో జరిగిన గురుస్వాముల సమ్మేళనం లో ఘనంగా సన్మానించారు. విజయవాడ నగరం ఏ వి ప్యాలెస్ లో ఆదివారం అయ్యప్ప మహా సంకల్పం శంఖరావం కార్యక్రమం సందర్భంగా గురుస్వాముల సమ్మేళనం ను మహా సంకల్ప కార్యనిర్వాహక కమిటీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి డాక్టర్ రంగు ముత్యం రాజు గురుస్వామి ఇట్టి సమావేశం నకు అయ్యప్ప ధర్మ ప్రచార సభ ద్వారా హాజరైనారు. ఈ సందర్భంగా వారిని కమిటీ చైర్మన్ సి ఏ సుంకరి అక్కయ్య నాయుడు, ఏ బి ఏ పి జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్, రాష్ట్ర అధ్యక్షులు పుల్లం రాజు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



నవంబర్ 22 నా విజయవాడ నగరం లో జరగనున్న అయ్యప్ప మహా సంకల్పం పూజ కార్యక్రమం విజవంతం అయ్యో విదంగా గురు స్వాములు, అయ్యప్ప స్వామి భక్తులు కృషి చేయాలని కోరారు. తనను సన్మానించిన కమిటీ సభ్యులకు ముత్యం రాజు గురుస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## రేణుక చౌదరిని కలిసిన సర్వోత్తమ్ రెడ్డి

భానుపురి/ఖమ్మం



రాజ్యసభ సభ్యురాలు, మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి ని మర్యాద పూర్వకంగా కలిసిన నల్లగొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచార నిర్వహణ, గ్రాడ్యుయేట్ ఓటర్లను సమన్వయం చేసుకోవడం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, రాంరెడ్డి చరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దామిడి ప్రదీప్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ ట్రైన్ సాధన కోసం వనితక్క చేస్తున్న కృషిని గుర్తించాలి

భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించాలనే లక్ష్యంతో వనితక్క పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఎంతో కష్టపడుతున్నారు. ఒక మహిళ అయి ఉండి కూడా ఎండనక, వాననక, ఉదయం నుంచి సాయంత్రం వరకు టెంట్ వద్ద కూర్చొని తనవంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారు.అంతేకాకుండా, నేరేడుచర్ల నుంచి అనేక పర్యాయాలు మహిళలను సమీకరించి, వారిని బస్సుల్లో సూర్యాపేటకు తీసుకొచ్చి, టెంట్ వద్ద కూర్చోబెట్టి, సాయంత్రం వరకు దీక్షలో పాల్గొనేలా ఎంతో శ్రమిస్తున్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత వారిని తిరిగి బస్సుల్లో నేరేడుచర్లకు పంపించే బాధ్యతను కూడా తీసుకుంటున్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన కోసం ఆమె చేస్తున్న ఈ కృషి నిజంగా అభినందనీయం.అయితే, ఆమె ఒక మెసేజ్‌ను చూసి, ఈ గ్రూపుతో తనకు పెద్దగా సంబంధం లేదని, అవసరం లేదని భావించి గ్రూపు నుంచి తొలగించినట్లు తెలుస్తోంది. అలాంటి ఒక చిన్న విషయాన్ని ఇంత పెద్ద వివాదంగా మార్చి, దాన్ని గ్రూపులో చర్చకు పెట్టడం ఎంతవరకు సమంజసం?




బుల్లెట్ ట్రైన్ సాధన అనేది ఒకరి వ్యక్తిగత ప్రయోజనం కోసం చేస్తున్న పోరాటం కాదు. ఇది సూర్యాపేట జిల్లా అభివృద్ధి కోసం అందరం కలిసి చేస్తున్న ఉద్యమం. ఇలాంటి సమయంలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం, చిన్న చిన్న విషయాలను పెద్దవిగా చేయడం వల్ల ఉద్యమానికి నష్టం కలిగే అవకాశం ఉంది. అదే విధంగా ఎన్నో కార్యక్రమాలలో బుల్లెట్ ట్రైన్ సంబంధించిన విషయాలు వచ్చినాయి. కాబట్టి అలాంటి విషయం వచ్చిందని ప్రతి ఒక్క కార్యక్రమాన్ని తీసుకొచ్చి ఈ గ్రూపులో పెట్టడం సమంజసం కాదు. రెండో విషయానికి వస్తే ఉద్యమాలకు తూట్లు ఎవరు పడవారు. కొందరుంటారు సికంద్రీ పాతలు పోషిస్తూ టెంటు కింద ఒక్కమాట, టెంటు బయట ఒక్కమాట మాట్లాడుతూ చేస్తా ఉన్నారు. టెంటు కోలితే కనీసం బాధ్యతగా ఉండి టెంటు పెట్టాల్సిన వాళ్లు దాన్ని కూడా గ్రూపులలో నెగటివ్గా పెడుతూ తన ప్రచారం చేసుకుంటారు. ఇలాంటి వాళ్లతోనే ఉద్యమాలకు తూట్లు పడతాయి తప్ప మరొక రితిక మరొకరితో కాదు.

# ఘనంగా సీతారామచంద్రస్వామి మాస కళ్యాణం

భానుపురి/సూర్యాపేట కల్చరల్

జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి పునర్వసు జన్మ నక్షత్ర సందర్భంగా ఆదివారం మాస కల్యాణం ను దేవాలయ అర్చకులు దరూరి సింగరాచార్యుల ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహములకు పంచామృత అభిషేకం నిర్వహించారు. పట్టు వస్త్రాలు అలంకరింపజేసి, వివిధ రకాల పూలతో అలంకారం చేసి వివిధ రకాల పండ్లతో నైవేద్యం సమర్పించారు. శాస్త్రోక్తంగా మాంగల్య దారణతో కళ్యాణ తంతు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు,



కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్,భక్తులు ఈగ వెంకటేశ్వర్లు, షీలా శంకర్, సోమ సుమన్, వీరవెల్లి రామ్మూర్తి, అప్పారావు, గన్నవరపు రమణ, కొత్తూరు రాజు, కక్కిరేణి విజయ్, అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిరం మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# పీఎం సూర్యఘర్ పథకంపై అవగాహన సదస్సు



భానుపురి /సూర్యాపేట టౌన్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సూర్యాపేట సర్కిల్ పరిధిలోని 33/11కేవీ సబ్‌స్టేషన్, జమ్మిగడ్డ ప్రాంగణంలో అక్టోబర్ 2 నుంచి 4వ తేదీ వరకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు పెద్ద సంఖ్యలో విద్యుత్ వినియోగదారులు హాజరై పథకానికి సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకోవడంతో పాటు, పథకం కోసం నమోదు చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సర్కిల్ ఎస్. ఈ పి. యాదగిరి, డీఈ (టెక్నికల్) ఎన్. వెంకటకృష్ణయ్య, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ సిబ్బంది, ఆపరేషన్ ఏడీలు, ఏఈలు, రెడ్కో శాఖ, బ్యాంక్ సిబ్బంది,వివిధ యూనియన్ నాయకులు, విద్యుత్ వినియోగ దారుల సేవా శాఖ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్.ఈ. పి. యాదగిరి ఒక ప్రకటనలో కోరారు.

# రాష్ట్ర ఉత్తమ సామాజిక వేత్తకు సన్మానం

భానుపురి /సూర్యాపేట టౌన్

వయోవృద్ధుల భద్రత, గౌరవం,ఆరోగ్యం, పోషణ, సంరక్షణ రంగాల్లో విశిష్ట సేవలందించిన తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుడుగుంట్ల విద్యాసాగర్‌కు రాష్ట్ర ఉత్తమ సామాజికవేత్త అవార్డు లభించిన సందర్భంగా ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో గల అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసి యేషన్



సభ్యులు విద్యాసాగర్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు.

## దసరా పండుగకు ప్రత్యేక బస్సు సర్వీసులు

భానుపురి/సూర్యాపేట టౌన్



దసరా పండుగను (విజయ దశమి) పురస్కరించుకుని ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సూర్యాపేట డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు డిపో మేనేజర్ ఊటుకూరి సునీత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్రత్యేక సర్వీసులు ఈ నెల 10 నుంచి 21వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్ (దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్) సూర్యాపేట. హైదరాబాద్ లోని దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్ ప్రాంతాల నుంచి సూర్యాపేటకు వచ్చే ప్రయాణికులు సూర్యాపేట నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**-శ్రీశైలం సర్వీస్....**

సూర్యాపేట నుంచి బయలుదేరే శ్రీశైలం బస్సుకు కూడా ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం అందుబాటులో ఉందని పేర్కొన్నారు.ప్రయాణికులు ఈ ప్రత్యేక బస్సు సర్వీసులను వినియోగించుకుని తమ ప్రయాణాన్ని సురక్షితంగా, సుఖవంతంగా కొనసాగించాలని కోరుకుంటున్నట్లు డిపో మేనేజర్ స్పష్టం చేశారు.

# చెంచల శ్రీనివాస్ కుటుంబానికి రూ.2,40,000 ఆర్థిక సాయం

భానుపురి/సూర్యాపేట టౌన్

మానవత్వానికి రాజకీయాలు అడ్డురావని సూర్యాపేట మున్సిపల్ కౌన్సిలర్లు చాటి చెప్పారు. తోటి ప్రజా ప్రతినిధి కుటుంబం ఆపదలో ఉన్నప్పుడు అండగా నిలవడమే తమ బాధ్యత అన్నట్లుగా పార్టీలకతీతంగా ఏకతాటిపైకి వచ్చారు.ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన 20వ వార్డు కౌన్సిలర్ చెంచల మణిలత భర్త, మాజీ కౌన్సిలర్ చెంచల శ్రీనివాస్ కుటుంబానికి తమ ఒక నెల గౌరవ వేతనాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు.

**-రూ.2.40 లక్షల ఆర్థిక సాయం**

స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాల ఫంక్షన్ హాల్‌లో ఆదివారం చెంచల శ్రీనివాస్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్లందరూ హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస్ కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అండగా నిలవాలని నిర్ణయించిన కౌన్సిలర్లు.. తమకు ప్రభుత్వం నుంచి అందే ఒక నెల గౌరవ వేతనాన్ని కుటుంబానికి అందజేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సేకరించిన రూ.2.40 లక్షలను కౌన్సిలర్ చెంచల మణిలత, ఆమె



కుమారుడు చెంచల నిఖిల్ నాయుడుకు అందజేశారు. భవిష్యత్తులోనూ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**-పార్టీలకతీతంగా ఏకతాటిపైకి..**

రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సాధారణంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో.. పార్టీల భేదాలను పక్కనపెట్టి తోటి కౌన్సిలర్ కుటుంబానికి ప్రజాప్రతి నిధులంతా అండగా నిలవడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు ప్రదర్శించిన ఐక్యత, మానవత్వం స్థానికంగా చర్చనీ యాంశంగా మారింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది వైస్ చైర్మన్ మహమ్మద్ షఫీ ఉల్లా, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ నాగార్జున అంగిరేకుల తదితర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# రామసహాయం రఘురాం రెడ్డి ని కలిసిన సర్వోత్తమ్ రెడ్డి

భానుపురి/ఖమ్మం

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన నల్లగొండ- -ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి.ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచార నిర్వహణ, గ్రాడ్యుయేట్ ఓటర్లను సమన్వయం చేసుకోవడం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, రాంరెడ్డి చరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండి రమేష్, మాజీ ఎంపిపి బీరవోలు రవీందర్ రెడ్డి, సూర్యాపేట మండల మాజీ వైస్ ఎంపిపి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్యామ్ సుందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు



దామిడి ప్రదీప్ రెడ్డి, నాగిరెడ్డి రవీందర్ రెడ్డి (కబడ్డీ), బీరవోలు వీరారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి చూపుతోపాటు పేదల జీవితాల్లో వెలుగులు



భానుపురి /తుంగతుర్తి

అక్షర ఫౌండేషన్ సూర్యాపేట, శంకర కంటి హాస్పిటల్ హైదరాబాద్ సం యుక్త ఆధ్వర్యంలో, సంకినేని కమలమ్మ--రామారావు జ్ఞాపకార్థం ఎస్.కె. ఆర్. కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ సౌజన్యంతో తుంగతుర్తిలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని రవీందర్ రావు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంకినేని రవీందర్ రావు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. “సర్వేంద్రియాణాం నయనం ప్రధానం” అని పేర్కొంటూ, కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఐ క్యాంపులో మంచి సర్వీస్ అందిస్తున్న శ్రీలక్ష్మి పారామెడికల్ కాలేజ్ సూర్యాపేట విద్యార్థులను అభినందించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 160 మంది కంటి సమస్యలతో వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం 30 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించగా, వారిని తదుపరి చికిత్స మరియు ఆపరేషన్ల కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.

# హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ని కలిసిన సర్వోత్తమ్ రెడ్డి

భానుపురి/పాలకుర్తి

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నల్లగొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచార నిర్వహణ, గ్రాడ్యుయేట్ ఓటర్లను సమన్వయం చేసుకోవడం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, రాంరెడ్డి చరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండి రమేష్, మాజీ ఎంపిపి బీరవోలు రవీందర్ రెడ్డి, సూర్యాపేట మండల మాజీ వైస్ ఎంపిపి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్యామ్ సుందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దామిడి ప్రదీప్ రెడ్డి, నాగిరెడ్డి రవీందర్ రెడ్డి (కబడ్డీ), బీరవోలు వీరారెడ్డి,



మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ తదితరులు పాల్గొన్నారు.